ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఎన్నికల రెండో విడత నామినేషన్ల దాఖలు ఈరోజుతో ముగిసింది.
2. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని బిఆర్ఎస్ నాయకురాలు దాఖలు చేసిన పిటిషన్ పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తన తీర్పును రిజర్వు చేసింది.
3. చేనేత కార్మికుల కోసం చేపట్టిన అన్ని సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
4. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా , చింతలమానేపల్లి మండలంలో గత 24 గంటల్లో ఏనుగు ఇద్దరు రైతులపై దాడి చేసిన నేపథ్యంలో అటవీశాఖ, పోలీసు, రెవెన్యూ శాఖల బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు.

**LAST DATE:**

లోక్‌సభ ఎన్నికల రెండో విడత నామినేషన్ల దాఖలు ఈరోజుతో ముగి సింది. ఈ దశలో ఔటర్ మణిపూర్ లోకసభ నియోజకవర్గంలోని మిగిలిన భాగంతో పాటు 12 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఔటర్ మణిపూర్ నియోజకవర్గంలోని కొంత భాగానికి తొలి దశలో ఎన్నికలు జ రుగుతాయి. కేరళలో 20 సీట్లు, కర్ణాటకలో 14 సీట్లు , రాజస్థాన్‌లో 13 సీట్లు , ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఎనిమిది సీట్లు , మధ్యప్రదేశ్‌లో ఏడు సీట్లు, అస్సాం, బీహార్‌లో ఐదేసి స్థానాలు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్‌లో మూడేసి సీట్లు , మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌లలో ఒక్కో స్థానానికి రెండో దశలో

ఎన్నికలు జరుగుతాయి. ఈ రెండవ విడత పోలింగ్ ఈనెల 26న జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్ మినహా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో నామినేషన్ల పరిశీలన ఈ నెల 5న జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్‌లో ఈనెల 6వ తేదీన పరిశీలన జరగుతుంది.

**NSD**

**OPEN LETTER:**

రాష్ట్రంలో చేనేత కార్మికుల కోసం చేపట్టిన అన్ని సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రికి రాసిన ఒక బహిరంగ లేఖలో రామారావు.... నేతన్నల దీనస్థితిని వివరించారు. గత నాలుగు నెలలుగా గత ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్నింటిని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివే యడంతో చేనేత కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింద ని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ బడ్జెట్‌తో చేపట్టిన నేత కార్మికులకు రుణమాఫీ, చేనేత మిత్ర, నేతన్నకు భీమా, బతుకమ్మ చీరల కార్యక్రమం - రెండు పేర్వేరు కార్పొరేషన్ల ఆరోగ్య బీమా వంటి చేనేత సంక్షేమ కార్యక్రమాలు కొనసాగడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చేనేతకారుల సంక్షేమ పథకాలను రాజకీయ కోణంలో చూడవద్దని, గత ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలను ఇప్పుడు కూడా కొనసాగించాలని తారక రామారావు ప్రభుత్వాన్ని కోరారు.

**SHANKAR**

**SANGAREDDY:**

సంగారెడ్డి జిల్లాలోని బల్క్ డ్రగ్స్ తయారీ కర్మాగారంలో నిన్న రియాక్టర్ పేలిన ఘటనలో అగ్నిమాపక శాఖ అధికారులు శిథిలాల కింద నుంచి ఈరోజు మరొక మృతదేహాన్ని బయటకు తీయడంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. యూనిట్ 1లో పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక శాఖ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 35 మంది ఉద్యోగులు ఉన్నారని సంగారెడ్డి ప్రాంతీయ అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ చెప్పారు. ఈ పేలుడు ఘటనలో సంస్థ డైరెక్టర్‌తో సహా నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా, మరో

20 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరు నిన్న రాత్రి హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇలా ఉండగా, SB ఆర్గానిక్స్ సంస్థ ఉద్యోగులు, గాయపడిన వారి కుటుంబాలు , బంధువులు ప్లాంట్ వద్ద వైద్య చికిత్స కోసం, నష్టపరిహారం డిమాండ్ చేస్తూ - నిరసన చేపట్టారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు మృతుల కుటుంబానికి 50 లక్షల రూపాయలు చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

**PTC, SANGAREDDY**

**FAKE MESSAGE:**

ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయడానికి వీలు లేదంటూ సామాజిక మాధ్యమాలలో, వాట్సాప్ ద్వారా ప్రచారంలో ఉన్న తప్పుడు సందేశాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సూచించింది. ఎన్నికల విధి నిర్వహణలో ఉండే, అర్హులైన ఉద్యోగులు నిర్దేశిత ఓటర్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొంది. నకిలీ సందేశాలు, తప్పుదారి పట్టించే సందేశాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువంటి వాటిని పట్టించుకోవద్దని ఎన్నికల కమిషన్ సూచించింది. అధికారిక సమాచారం కోసం ఎన్నికల కమీషన్ వెబ్ సైట్ ను చూడాల్సిందిగా కోరింది.

**NSD**

కిషన్ రెడ్డి:

2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించిందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కిషన్ రెడ్డి... బిఆర్ఎస్ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యలతో , అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పార్టీ ఫిరాయింపుల చట్టానికి తూట్లు

పొడిచిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై జరుగుతున్న విచారణలో అనేక భయంకరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. 2014 శాసనసభ ఎన్నికలు , 2019 పార్లమెంటు ఎన్నికలు, ఆ తర్వాత జరిగిన దుబ్బాక , హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికల్లో పూర్తిగా కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ని బంధనలకు విరుద్ధంగా వ్యవహరించింద ని మంత్రి ఆరోపించారు.

ఎస్.డి.పి

కవిత

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని బిఆర్ఎస్ నాయకురాలు కవిత దాఖలు చేసిన పిటిషన్ పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తన తీర్పును రిజర్వు చేసింది. ప్రత్యేక న్యాయమూర్తి కవిత తరుపు న్యాయవాధి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరఫు వాదనలు విన్న తర్వాత ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా సోమవారం నాడు కోర్టు తన తీర్పును ప్రకటిస్తుందని తెలిపారు.

డెస్క్

**ELEPHANT:**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలంలో ఈ తెల్లవారుజామున దాడి చేసి, పొలంలో పనిచేస్తున్న రైతును చంపిన ఏనుగు - బూ రేపల్లి గ్రామం సమీపంలో కనిపించింది. గత 24 గంటల్లో ఈ ఏనుగు ఇద్దరిని చంపింది. ఈ సంఘటనతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు, చింతల మానేపల్లి మండలంలో భయాందోళనలు నెలకొన్నాయి. పొలాల్లో వరి పంటకు నీరందిస్తున్న కారు పో చయ్యపై దాడి చేసి చంపేసింది. నిన్న ఈ ఏనుగు పొలంలో పని చేస్తున్న అల్లూరి శంకర్ పై దాడి చేయడంతో ఆయన మృతి చెందాడు. బెజ్జూరు మండలం, సులుగుపల్లి గ్రామం వైపు ఈ ఏనుగు వెళ్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అటవీశాఖ, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారుల బృందాలు పచ్చిక బయళ్ల మార్గంలో ఉన్న

పరిసరాల్లో గాలింపు చర్యలు చేపట్టారు . మండలంలో పోలీసులు 144వ సెక్షన్ విధించారు. ఇదిలా ఉండగా ఏనుగు దాడిలో చనిపోయిన రైతు కుటుంబంలో ఒకరికి - ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డాక్టర్ పి.హరీష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**PTC, MNCL**

**బాబూ జగ్జీవన్ రామ్**

స్వాతంత్ర్య సమరయోధుడు , మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. బాబూజీ స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని, ఆయన ఆశయ సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

**PN**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 4th APRIL, 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**LAST DATE:** The filing of nominations for the second phase of the Lok Sabha elections will end today. The Elections will be held in 88 Lok Sabha seats in 12 States and Union Territories along with the remaining part of the Outer Manipur Lok Sabha constituency in this phase. A part of the Outer Manipur constituency will go to polls in the first phase. Twenty seats of Kerala, 14 seats of Karnataka, 13 seats of Rajasthan, eight seats each of Uttar Pradesh and Maharashtra, seven seats of Madhya Pradesh, five seats each in Assam and Bihar, three seats each of West Bengal and Chhattisgarh and one seat each in Manipur, Tripura and Jammu and Kashmir will go to polls in this second phase. The voting for this phase will be held on the 26th of April. The scrutiny of nominations across all States and Union Territories will be done on the 5th of April except in Jammu and Kashmir. In Jammu and Kashmir, the scrutiny will be held on the 6th of April. NSD 12